

RNI Regd.No: APTEL/2012/45871

# ఇదినిజం


సాయంకాలం దినపత్రిక

పొట్టిశ్రీరాములు నెల్లూరు | సంపుటి : 19 | సంచిక: 278 | ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి | బుధవారం 17, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

## సింగపూర్ తర్వాత పెట్టుబడులకు

# ఏపీనే ఉత్తమ గమ్యస్థానం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




అమరావతి, (ఇదినిజం ప్రతినిధి): సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఏపీకి మంచి సంబంధాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే తనకు చాలా అభిమానమని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం నుంచే సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించామని ప్రస్తావించారు. మంగళవారం సింగపూర్‌లో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 బిజినెస్ రోడ్ షోకి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహక సమావేశంగా సింగపూర్‌లో తొలి రోడ్ షోని సీఐఐ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ని తయారు చేశామని తెలిపారు. బ్లూ, గ్రీన్ రాజధానిగా అమరావతి నిర్మాణం కోసం ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను సింగపూర్ రూపొందించిందని వెల్లడించారు.

**సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం..**

ఏపీ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని నగరాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. సింగపూర్ తర్వాత పెట్టుబడులు పెట్టాలనుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతమని స్పష్టం చేశారు. సింగపూర్ తర్వాత రెండో నివాసంగా అమరావతిని, ఏపీని మార్చుకోమని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఏపీలో భూమి, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిట్టల్‌కు అన్ని అనుమతులు వేగంగా ఇచ్చామని చెప్పుకొచ్చారు. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుందని తెలిపారు. అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతుందని.. వారికి గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

**ఆపరేషనల్ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నాం..**

పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయని ప్రస్తావించారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7 వేల కోట్లతో శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభిస్తోందని తెలిపారు. ఏపీలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఇవి ప్రత్యక్ష ఉదాహరణలని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్శిటీనీ కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పనిచేస్తూనే నైపుణ్యాలు, ఉన్నత విద్యార్హతలను సాధించేలా ఈ ఆపరేషనల్ యూనివర్శిటీలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ విస్తృతి పెరిగిందని.. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయని చెప్పుకొచ్చారు. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవల్ని అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆక్వాఫీడ్ ధరలు తగ్గించాల్సిందే..

### చంద్రబాబు సర్కార్‌కు వైఎస్ జగన్ అల్టిమేటం



అమరావతి, పల్లెక్రాంతి : ఆక్వాఫీడ్ ధరలు తగ్గించాల్సిందేనని లేదంటే ఆక్వా రైతులతో కలిసి ఉద్యమిస్తామని ఏపీలోని కూటమి ప్రభుత్వానికి మాజీ సీఎం వైఎస్ జగన్ హెచ్చరించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో జగన్‌తో ఆక్వా రైతులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం ఎంతో కృషి చేశామన్నారు. కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. నేడు రైతులు ఏపీలో దర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఆక్వాఫీడ్ ధరల్ని ఈ నెలాఖరులోగా తగ్గించాలని, లేదంటే రైతుల తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు వైసీపీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## బిసిలంటే గొడ్డలి పార్టీకి కక్ష: నారా లోకేష్



అమరావతి, జూన్ 16 (ఇదినిజం ప్రతినిధి): వైఎస్ఆర్సీపీపై మంత్రి నారా లోకేశ్ పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం మంగళవారం అమర్‌నాథ్ గౌడ్ వర్ధంతి సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా ఓ వీడియో షేర్ చేశారు. బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టిందని, అమర్ నాథ్ గౌడ్‌ని బలిగొని మూడేళ్లు అయిందని గుర్తుకు చేశారు. అక్కను గొడ్డలి పార్టీ నేతలు వేధిస్తుంటే ప్రశ్నించినందుకు జూన్ 15, 2023న బడికి వెళ్తున్న 15ఏళ్ల బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా కొట్టి, కట్టేసి సజీవదహనం చేశారని తెలిపారు. నాడు గొడ్డలి పార్టీ నిందితులను రక్షించేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. బీసీలు అంటే జగన్‌కు ఎంత కక్షో అమర్నాథ్ గౌడ్ సజీవదహనం నిరూపించిందని తీవ్ర ఆరోపణలు చేశారు. గొడ్డలి పార్టీ వల్ల అన్ని విధాలా నష్టపోయిన అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు అమర్ నాథ్ గౌడ్ గురించి తన అక్క చెబుతున్న ఎమోషనల్ వీడియోను పోస్ట్ చేశారు.

## కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ కల్యాణ్ భేటీ..



అమరావతి, జూన్ 16(ఇదినిజం ప్రతినిధి): : ఢిల్లీలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల మంత్రి భూపేం ద్ర యాదవ్‌తో పవన్ సమావేశ మయ్యారు. ఏపీ అటవీ శాఖకు సంబంధించిన కీలక అంశాలు, పలు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. ఏపీకి సంబంధించిన కీలక ప్రతిపాదనలను సమర్పించినట్లు తెలిపారు. ఏపీ అటవీ శాఖ కోసం ఏర్పాటు చేస్తున్న 'అరణ్య భవన్'లో మానవ-వన్యప్రాణి ఘర్షణ నివారణ కేంద్రం, గ్రేట్ గ్రీన్ వాల్ మానిటరింగ్ సెంటర్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ వంటి ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అటవీ ప్రాంతాల్లో పులుల సంరక్షణ కోసం ప్రస్తుతం ఉన్న 90 బేస్ క్యాంపులను 150కు పెంచేందుకు అదనపు నిధులు కోరినట్లు పవన్ తెలిపారు. ఈ బేస్ క్యాంపుల ద్వారా సుమారు 300 మంది చెంచు యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు చెప్పారు. అటవీ ప్రాంతాల్లో గస్తీ నిర్వహణకు అవసరమైన మోటార్ బైకులు, డ్రైరేషన్ తదితర సౌకర్యాలకు కూడా కేంద్ర సహకారం కోరానని వెల్లడించారు. రాష్ట్రంలో పులుల సంఖ్య పెరగడంతో జన్యు వైవిధ్యం కాపాడేందుకు ఇతర రాష్ట్రాల నుంచి ఆరు ఆడ పులులను తీసుకొచ్చేందుకు చర్చించామన్నారు. గోదావరి నదిలో కాలుష్య నివారణ చర్యల కోసం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి బృందాన్ని పంపించాలని కేంద్రాన్ని కోరినట్లు పవన్ చెప్పారు. కాలుష్య స్థాయిని అంచనా వేసి తగిన నివారణ చర్యలు చేపట్టేందుకు కేంద్రం సహకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1,050 కిలోమీటర్ల తీరప్రాంతంలో సుమారు 450 కిలోమీటర్ల మేర మంగ్రూవ్, కాజూరినా, తాటి చెట్ల పెంపకం చేపడుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్ పనులు పూర్తిచేశాం: మంత్రి నిమ్మల




దోర్నాల,(ఇదినిజం ప్రతినిధి):వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్ పనులు పూర్తిచేశామని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మార్కాపురం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కొల్లంవాగు నుంచి 1 టీఎంసీ నీరు టన్నెల్స్‌లోకి చేరేలా 1.80లక్షల క్యూబిక్ మీటర్లకు గాను.. ఇప్పటి వరకు 58వేల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించామన్నారు. గత 20 నెలల్లో టన్నెల్-2లో 7 కి.మీ లైనింగ్‌కి గాను.. 5.5 కి.మీ పనులు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన 1.5 కి.మీ లైనింగ్ జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయని వివరించారు. ఫీడర్ కెనాల్‌లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులను జనవరిలో ప్రారంభించి 5 నెలల్లో పూర్తి చేశామన్నారు. తీగలేరు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్స్‌తో పాటు పర్మనెంట్ డైవర్షన్ రోడ్డు పనులు సైతం జూన్ నెలాఖరు నాటికి పూర్తికానున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం సీజన్ మొదలయ్యే నాటికి నల్లమలసాగర్ రిజర్వాయర్ నింపేలా పనులు జరుగుతున్నాయన్నారు. ఈనెలలో సీఎం చేతుల మీదుగా నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పరిహారం అందిస్తామని తెలిపారు. నల్లమలసాగర్ రిజర్వాయర్‌లో నీళ్లు నింపేందుకు, నిర్వాసితుల పునరావాసానికి రూ.905 కోట్లు కేటాయించామని మంత్రి నిమ్మల వివరించారు.

## అమర్‌నాథ్ వ్యాఖ్యలపై సరైన సమయంలో సమాధానం చెప్తా: అనిత



అమరావతి, (ఇదినిజం ప్రతినిధి): గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత స్పందించారు. రాజకీయ ముసుగు వేసుకొని మహిళల్ని కించపరిచేలా మాట్లాడుతున్న వారికి మరో వేదికపై సమాధానం చెబుతానన్నారు. పోలీసుశాఖ పనితీరుపై మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. "నా డిపార్ట్‌మెంట్ పనితీరును ప్రశంసించుకునే సమయంలో అనవసర వ్యక్తులు చేసిన వ్యాఖ్యలపై చర్చకు తావివ్వను. మేం ఎక్కడైనా పొరపాటున ఒక మాట మాట్లాడితే ముఖ్యమంత్రి చంద్రబాబు మమ్మల్ని పిలిచి మందలిస్తారు. ఇది ఇతర పార్టీలు ఎందుకు పాటించవో అర్థంకాదు. మహిళల్ని కించపరిచే వారు, అసభ్య పోస్టులు పెట్టేవారు తమకూ తల్లి, చెల్లి ఉన్నారని గ్రహించాలి" అని అనిత హితవు పలికారు

## ఇకపై దగ్గు మందు కొనుగోలుకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి: కేంద్రం



ఢిల్లీ, (ఇదినిజం ప్రతినిధి): దగ్గు మందు విక్రయాల విషయంలో నియంత్రణ చర్యలకు కేంద్రం ఉపక్రమించింది. ఇకపై దగ్గుమందుతో సహా ఇతర సిరప్‌ల కొనుగోలుకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి చేసింది. ఈ మేరకు 1945 ఔషధ నిబంధనల్లో మార్పులు చేసింది. దీనిని షెడ్యూల్ 'కె' డ్రగ్స్ జాబితా నుంచి తొలగిస్తూ ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దేశంలోని ఔషధ నియంత్రణపై 'డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు'తో సంప్రదించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. గతేడాది నాసిరకం దగ్గుమందు సిరప్‌ల కారణంగా పలువురు చిన్నారులు మరణించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. దీంతో ఇకపై మెడికల్ షాప్‌లకు వెళ్లి నేరుగా దగ్గుమందు కొనుగోలు చేసే అవకాశం ఉండదు. గతేడాది రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో 'కోల్డ్‌రిఫ్' దగ్గుమందు కారణంగా 20కి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాల నేపథ్యంలో కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూరితమైనదిగా అధికారులు పేర్కొన్నారు. దీంతో ఆ సిరప్‌పై నిషేధం విధించారు.

RNI Regd.No: APTEL/2012/45871
ఈ నిజం
సాయంకాలం దినపత్రిక

# సంపాదకీయం

బుధవారం 17, జూన్ 2026


## ప్రైవేటీకరణ ఎత్తు

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎ.పి.ఎస్.ఆర్.టి.సి)ను ప్రైవేటీకరించేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ఉవ్విళ్లూరుతున్నట్లు ఇ-బస్‌ల నాటకం తెలియజేస్తుంది. కేంద్ర పథకం 'పిఎం ఇ-బస్' పేరిట ఆర్‌టిసి కి రాయితీపై మొత్తం 1,050 బస్సులను కేటాయించగా తొలి దశలో 750 బస్సులు రానున్నాయి. వాటి నిర్వహణను పిన్నాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రైవేటు ఏజెన్సీకి 12 బస్ డిపోలను ధారాదత్తం చేస్తోంది. బస్ డిపోలకు చెందిన భూముల్లో ఇ-బస్ స్టేషన్ల నిర్వహణ కేంద్రాలను నెలకొల్పేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇంధన ధరల్లో ఒడుదుడుకులు, భవిష్యత్తులో వాటి లభ్యతపై నియంత్రణలు, పర్యావరణ పరిరక్షణ అంశాలను దృష్టిలో పెట్టుకుంటే ఎలక్ట్రానిక్ బస్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. ఇ-బస్‌ల నిర్వహణను ఆర్‌టిసి కాకుండా ప్రైవేట్‌కు అప్పగించడంపైనే అభ్యంతరం. ఆసియాలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగంలోని ప్రజా రవాణ వ్యవస్థ ఎపిఎస్ ఆర్‌టిసి. ఆ సంస్థ ఎన్నో అవార్డులను, రివార్డులను అందుకొని ఖ్యాతి గడించింది. అటువంటి సంస్థకు ఇ-బస్‌లను సమర్ధవంతంగా నిర్వహించే సత్తా ఉంది. అయినప్పటికీ నిర్వహణా బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీకి ఇవ్వడం అంటే మన 'ప్రగతి చక్రాన్ని' క్రమంగా ధ్వంసం చేయడమే. ప్రైవేటు సంస్థకు దోచిపెట్టేందుకు అనువుగా లీజు ఒప్పందాలు రూపొందినట్లు వాటిని చూస్తే అర్థమవుతుంది. ఆర్‌టిసి బస్ డిపో భూముల్లో ప్రైవేటు ఏజెన్సీ ఇ-బస్‌లను నిలిపేందుకు వర్క్, చార్జింగ్ స్టేషన్ల వంటి సకల సదుపాయాలనూ ఆర్‌టిసి నే తన స్వంత ఖర్చులతో సమకూరుస్తుంది. భూముల లీజు 33 ఏళ్ల వరకు ఉంది. బస్‌కు కిలోమీటర్‌కు చెల్లించే చార్జీలు, సిబ్బంది నియామకాల వంటివి ఆర్‌టిసి చూసుకోవాలి. టిక్కెట్ల ద్వారా వచ్చే ఆదాయం ఆర్‌టిసి, ఏజెన్సీకి నిర్ణీత నిష్పత్తిలో షేర్ అవుతుంది. ఎంపిక చేసిన బస్ డిపోలను ఉన్నపళంగా ఖాళీ చేయించే దుర్మార్గం కొనసాగుతోంది. ఆర్‌టిసిని ప్రైవేటీకరించే కుట్రలు దేశంలో నయా-ఉదారవాద విధానాలు ప్రారంభమైన నాటి నుంచి తరచూ ముందుకొస్తుండగా చైతన్యవంతమైన కార్మికులు, సిబ్బంది ప్రతిఘటించడం మూలంగా ప్రభుత్వాలు తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నాయి. కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు నిలిచిపోయాయి. ఆర్‌టిసి నష్టాలకు ప్రభుత్వాలే కారణం. పలు తరగతుల ప్రజలకు ప్రభుత్వాలు రాయితీలు ప్రకటించి నిధులను సరిగ్గా రీయింబర్స్ చేయవు. కూటమి ప్రభుత్వాన్నే తీసుకుంటే మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు స్త్రీ-శక్తి పథకం పెట్టగా ఏడాదికి కనీసం రూ. 2 వేల కోట్లవుతుందని అంచనా వేయగా ఇప్పటికి ఇచ్చింది నామమాత్రం. మరో వైపు బస్సులను, సిబ్బందిని పెంచకుండా కాలం చెల్లిన బస్సులను నడుపుతుండటంతో అటు ప్రయాణికులు, ఇటు సిబ్బంది నానా పాట్లు పడుతున్నారు. వీటన్నింటినీ పట్టించుకోకుండా ఆర్‌టిసికి బస్సులు నడపడం చేతకాదన్న ముద్ర వేసి ప్రైవేటుకు అప్పగించడం భవిష్యత్తులో ప్రజలకు ప్రభుత్వ రంగంలోని ప్రజా రవాణాను దూరం చేసే కుట్ర. ఈ కాలంలో ఎన్ని ప్రైవేటు బస్సులు అగ్నికి ఆహుతయ్యాయో, ఎన్ని ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యాయో ప్రభుత్వం గుర్తెరగాలి. కేంద్రం కొత్త రవాణా చట్టం తెచ్చి ఆర్‌టిసి పీక నులుముతోంది. ఇంకో వైపు ప్రధాని పొదుపు చర్యలంటూ ప్రజారవాణా పాట పాడటం విడ్డూరం. ప్రజా రవాణాపై కేంద్రానికి ప్రేమే ఉంటే ఇ-బస్‌ల నిర్వహణను ఆర్‌టిసికే అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి. ఆర్‌టిసి వినియోగించే డీజిల్‌పై పన్నులు తగ్గించాలి. సామాజిక బాధ్యత ఏకోశానా లేని ప్రైవేటుకు ఆర్‌టిసిని అప్పగించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కొని తలపెట్టిన దుర్మార్గం. దుష్ట పన్నాగం. ఆర్‌టిసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, దశాబ్దాలుగా సంపాదించుకున్న ఆర్‌టిసి ఆస్తుల పరిరక్షణకు ప్రజలు, సంస్థ కార్మికులు, సిబ్బంది నడుం కట్టాల్సిన సమయమిది.

## మానవీయ పెట్టుబడిదారీ విధానం-ఒక మిథ్య

అభ్యుదయ స్వభావం కలిగిన ఉదారవాదులు, సోషల్ డెమోక్రాట్లు చాలామంది పెట్టుబడిదారీ విధానాన్ని మరింత మానవీయ స్వభావం కలిగివుండేలా "సంస్కరించ" వచ్చునని నమ్ముతారు. అలా సంస్కరించడానికి కావలసిన రాజ్యాధికారాన్ని ప్రజాస్వామ్యయుత రాజకీయాల ద్వారా ఎన్నికలలో పొందవచ్చునని విశ్వసిస్తారు. అలా సంస్కరించిన పెట్టుబడిదారీ విధానాన్ని వ్యవస్థీకృత పద్ధతుల ద్వారా కట్టుదిట్టం చేసి ఎల్లకాలమూ కొనసాగేట్టు చేయవచ్చునని వారనుకుంటారు. అందుచేత సోషలిజం కోసం పోరాటం చేయవలసిన అవసరం ఏమాత్రమూ లేదని వారంటారు. ఈ విధమైన విశ్వాసానికి సైద్ధాంతిక భూమికను ఏర్పరచినవాడు జె.ఎం.కీన్స్ (ఈయన కూడా కేంబ్రిడ్జ్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లోని సంస్కరణవాద మేథో వారసత్వాన్ని అందిపుచ్చుకున్న వాడే). అంతవరకూ 'ఉదారవాదం' అంటే ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం కల్పించుకోకుండా ఉండడం అన్న అర్థం ఉండేది. కీన్స్ 'నయా ఉదారవాదం' అన్న పదాన్ని కొత్తగా కల్పించాడు. అంతకు పూర్వపు 'ఉదారవాదం'లో మాదిరిగా కాకుండా రాజ్యం శక్తివంతంగా మార్కెట్‌లో జోక్యం చేసుకోవడం అన్నది ఇక్కడ కీన్స్ కొత్తగా తోడు చేసిన 'నయా' అన్నదాని అర్థం. రాజ్యం జోక్యం చేసుకోవడం ద్వారా దాదాపు అందరికీ ఉపాధిని కల్పించడం, ఆదాయాల పంపిణీలో సమ న్యాయం మరింత ఎక్కువగా అమలు చేయడం జరగాలని అతడు చెప్పాడు. రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో ఐరోపా ఖండంలో అనేక దేశాల్లో ఏర్పడిన సోషల్ డెమోక్రటిక్ ప్రభుత్వాలు కీన్స్ విధానాలనే తమ ఎజెండాగా స్వీకరించాయి. ఉపాధి అవకాశాలను బాగా పెంచి సంక్షేమ చర్యలను ఎక్కువగా అమలు చేసి "మానవీయ రూపంలో పెట్టుబడిదారీ వ్యవస్థ''ను నిర్మించాలన్నది వాటి ఆలోచన. కొద్ది సంవత్సరాలపాటు ఈ ప్రయోగం యుద్ధానంతర కాలంలో ఐరోపాలో అమలు జరిగింది. ఆ వెంటనే నయా ఉదారవాదం ఐరోపాను కమ్ముకుంది. ఉపాధి అవకాశాలను పెంచాలంటే రాజ్యం చేయవలసిన ఖర్చును పెంచాలి. అందుకు కావలసిన ధనాన్ని బడ్జెట్‌లో ద్రవ్యలోటును పెంచడం ద్వారా కాని, సంపన్నులపైన అదనంగా పన్నులను విధించడం ద్వారా కాని సమకూర్చుకోవాలి. కాని ఫైనాన్స్ పెట్టుబడి ఈ రెండింటినీ పూర్తిగా వ్యతిరేకించడంతో కీన్స్ సంక్షేమ విధానాలను కొనసాగించడం దాదాపు అసాధ్యం అయిపోయింది. ప్రవేశ పెట్టిన సంక్షేమ విధానాలను రద్దు చేసుకోవడమో లేక నీరుగార్చడమో చేయవలసి వచ్చింది. ఫ్రాన్స్ దేశాధ్యక్షుడిగా ఫ్రాంకాయిస్ మిట్టరాండ్ ఎన్నిక అయిన తర్వాత అనుభవం ఒక సరైన ఉదాహరణ. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో మిట్టరాండ్ ఎన్నికయాడు. అ వెంటనే కీన్స్ విధానాలను అమలు చేయడానికి పూనుకున్నాడు. అయితే దాని పర్యవసానంగా దేశంలో ఉపాధి అవకాశాలు పెరగలేదు సరికదా, దేశం నుండి ద్రవ్య పెట్టుబడి బైటకు తరలిపోయింది. ఫ్రెంచి కరెన్సీ ఫ్రాంక్ విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో పతనం అయ్యింది. దాంతో మిట్టరాండ్ తాను చేపట్టిన కీన్షియన్ విధానాలను ఉపసంహరించుకోవలసి వచ్చింది. "పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనడం కోసం" తాను ఆవిధంగా చేయవలసి వచ్చిందని మిట్టరాండ్ చెప్పకున్నాడు. కాని దాని అసలు అర్థం "కొద్దిమంది స్పెక్యులేటర్ల దురాశను సంతృప్తిపరచడం కోసం" అని గ్రహించాలి. అలా పెట్టుబడిదారీ వ్యవస్థను "మెరుగు దిద్దడం కోసం" జోక్యం చేసుకోవలసిన రాజ్యం కాస్తా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి చేతుల్లో బందీ అయి కూర్చుంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆడించినట్టల్లా ఆడే పనిలో ఉంది. అందుచేత పెట్టుబడిదారీ వ్యవస్థను మానవీయ లక్షణాలు కలిగివుండేట్టు "సంస్కరించడం" అనేది ఒక పెద్ద మాయ అని స్పష్టమైంది. ఉదారవాదులు, సోషల్ డెమోక్రాట్లు పెట్టుకున్న ఆశలన్నీ వమ్మయ్యాయి. ఇలా పెట్టుబడిదారీ వ్యవస్థను రాజ్యం అదుపులో నడిపించడం అనే దృక్పథం కేవలం సంపన్న దేశాలకే పరిమితం కాలేదు. మూడవ ప్రపంచ దేశాల్లో చాలా చోట్ల ఇది వ్యక్తమైంది. దేశభక్తి యుతంగా ఉండే బూర్జువావర్గం (ఇది దళారీ బూర్జువా వర్గానికి పూర్తి భిన్నమైనది) గణనీయమైన బలం కలిగివున్న దేశాల్లో, అక్కడి జాతీయ విముక్తి పోరాటాల్లో అది భాగస్వామి అయ్యింది. స్వతంత్రం సాధించిన అనంతరం అధికారం చేపట్టిన ప్రభుత్వాలు దేశాభివృద్ధి క్రమంలో ఈ పెట్టుబడిదారులకు కూడా పాత్ర ఉందని భావించాయి. మరోవైపు ఈ ప్రభుత్వాలు సోషలిస్టు స్వభావం కలిగిన ప్రభుత్వ రంగాన్ని నిర్మించే కృషిని కూడా చేపట్టాయి. ఇండియాను గనుక తీసుకుంటే ఇక్కడ అభివృద్ధి విధాన లక్ష్యం "సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించడం" అని చెప్పుకున్నారు. ఈ వ్యవస్థలోనే ఇంకా తన ఉనికిని కొనసాగిస్తున్న పెట్టుబడిదారీ శక్తులు ఈ లక్ష్యానికి లోబడి వ్యవహరిస్తూ, ప్రభుత్వ అజమాయిషీకి తలొగ్గుతూ, ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి తోడ్పడగలవని భావించారు. అయినప్పటికీ, ఇప్పుడు ఇండియాలో గత వందేళ్ళ కాలంలోనూ ఎన్నడూ లేనంత స్థాయిలో ఆదాయాల అసమానతలు పెరిగిపోయాయి. ఈ అసమానతలు ప్రపంచంలోని చాలా ఇతర దేశలలో ఉన్నదానికన్నా ఎక్కువగా ఉన్నాయి. ఇంత వేగంగా ఈ అసమానతలు పెరగడం అనే క్రమం 1980 దశకం తర్వాత వేగం పుంజుకుంది. మనకు స్వతంత్రం వచ్చేనాటికి జాతీయాదాయంలో 12 శాతం ఒక్క శాతంగా ఉన్న సంపన్నులకు దక్కేది. 1982 నాటికి వాళ్ళ వాటా 6 శాతానికి తగ్గింది. కాని అక్కడి నుంచీ దిశ మారింది. 2022-23 నాటికి ఈ ఒక్క శాతం సంపన్నులకు జాతీయాదాయంలో ఏకంగా 22.6 శాతం దక్కుతోంది. ఈ మార్పు నయా ఉదారవాద విధానాల అమలు కాలంలో జరిగింది (ఈ గణాంకాలు ప్రపంచ అసమానతల గణాంకాల నుండి సేకరించినవి). ఇక్కడ మన ముందున్న ప్రశ్న ఏమిటి? రాజ్యం అదుపులో ఉంటూ, సంస్కరించబడి మానవీయ లక్షణాలతో పెట్టుబడిదారీ వ్యవస్థను నడిపించవచ్చునన్న దృక్పథం 'మిథ్య'గా ఎందుకు మిగిలిపోయింది? అన్నదే ఆ ప్రశ్న. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో రాజ్యం మీద పెట్టుబడిదారీ వర్గపు పెత్తనం అంతకు ముందే మళ్ళీ మొదలైంది. కాని మూడవ ప్రపంచ దేశాల్లో, రాజ్యం అదుపు అమలు జరుగుతున్న చోట్ల కూడా పెట్టుబడిదారీ వర్గం తనకు నచ్చినట్టు వ్యవహరించగలిగే శక్తిని సంతరించుకోవడం ఎలా సాధ్యమైంది? పెట్టుబడిదారీ విధానం స్వభావంలోనే ఈ ప్రశ్నకు సమాధానం ఉంది. పెట్టుబడిదారీ విధానపు స్వభావాన్ని కీన్స్ సగమే అవగతం చేసుకున్నాడు. ఈ పెట్టుబడిదారీ విధానంలో 'వ్యక్తులే' (ఎవరికి వారుగా పెట్టుబడిదారులే) చాలా 'హేతుబద్ధంగా' నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, ఆ నిర్ణయాలన్నీ కలగలిపి ఒకే కాలంలో అమలు జరుగుతున్నప్పుడు వాటి ఫలితం "హేతుబద్ధంగా" ఉండబోదని కీన్స్ స్పష్టంగానే చూశాడు. మరోలా చెప్పాలంటే ఈ పెట్టుబడిదారీ విధానం అరాచకంగా నడుస్తుందని కీన్స్ గుర్తించాడు. ఆ అరాచకాన్ని నియంత్రించడానికి రాజ్యం జోక్యం చేసుకోవడం అవసరమని భావించాడు. అయితే పెట్టుబడిదారీ విధానానికి ఉన్న అవలక్షణం కేవలం 'అరాచకం' మాత్రమే కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థకు దోపిడీ స్వభావం ఉంది. దానితోబాటు నియంత్రణా రహితంగా, స్వయం-చలితంగా, సద్యోజనితంగా నడిచే విధానం ఇది. ఇందులో వ్యక్తులు వారి వారి ఇష్టాలను బట్టి కాక, వ్యవస్థలో నిబిడీకృతమైవున్న పోటీ కారణంగా దానికి తట్టుకుని నిలదొక్కుకునే విధంగా నడవవలసి వస్తుంది. ఈ వ్యక్తుల (పెట్టుబడిదారుల) చైతన్యంతో గాని, వారి కోరికలతోగాని నిమిత్తం లేకుండా ఈ వ్యవస్థ నడుస్తుంది. ఆ క్రమంలోనే అప్పటికప్పుడు పలు ధోరణులు తలెత్తుతూ వుంటాయి. మార్క్స్ అటువంటి ధోరణులలో ఒకదాని గురించి చర్చించాడు. అదే "కేంద్రీకృతం అయ్యే దిశగా పెట్టుబడి నడక". అంటే కాలం గడుస్తున్న కొద్దీ పెట్టుబడి అంతకంతకూ పెద్ద పెద్ద మొత్తాల్లో ఒక్కో దగ్గర పోగుబడుతూ వుండడం. పెద్దగా చర్చ జరగని మరో లక్షణం కూడా పెట్టుబడిదారీ విధానానికి ఉంది. తన కదలికలకు ఎదురయ్యే ఆటంకాలను అధిగమించడానికి గాని, తప్పించుకు పోవడానికి గాని పెట్టుబడి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే వుంటుంది. ఇందుకోసం మార్కెట్ లోకి కొత్త ఉత్పత్తులను, కొత్త సాంకేతికతను ఎప్పటికప్పుడు ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఎవరు అందరికన్నా ముందు కొత్త ఉత్పత్తి విధానాలను ప్రవేశ పెడతారో వారు ప్రభుత్వ నియంత్రణల పరిమితులను అధిగమించే అవకాశాలు ఎక్కువగా పొందగలుగుతారు. ఎవరైతే కొత్త ఉత్పత్తులను మార్కెట్లో తక్కిన అందరికన్నా ముందు ప్రవేశ పెడతారో వారు తక్కినవారి కన్నా ఎక్కువ లాభాలను పొందగలుగుతారు. పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగే ఫలితంగా దాని పరిమాణం (సైజు) పెరిగిపోతూ వుంటుంది. సైజు పెరుగుతున్న కొద్దీ తన మీద అమలయ్యే నియంత్రణలను అధిగమించగల శక్తి పెరుగుతూ పోతుంది. చిన్న సైజులో ఉన్నప్పుడు రాజ్యం నియంత్రణకు లోబడి వ్యవహరించవలసి వుంటుంది. ఆ సైజు పెరుగుతున్న కొద్దీ రాజ్య నియంత్రణ చట్రాన్ని దాటిపోగలిగే శక్తి పెరుగుతూ పోతుంది. అంటే పెట్టుబడిని ఎల్లకాలమూ ఒకే విధంగా నియంత్రించగల శక్తి రాజ్యానికి ఉండదు. మొదట్లో రాజ్యం పెట్టుబడిని నియంత్రించ గలుగుతుంది కాని పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగేకొద్దీ రాజ్య నియంత్రణా శక్తిని అది దెబ్బ తీస్తుంది. ఇదేదో ఊహాజనితంగా చెప్తున్న జోస్యం వంటిది కాదు. కీన్స్ విధానాలు దెబ్బ తినిపోయింది ఈ విధంగానే. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో కీన్స్ విధానాలను అమలు జరుపుతున్నప్పుడు మొదట్లో వారికి తాత్కాలికంగా చెల్లింపుల్లో ఏర్పడిన లోటును భర్తీ చేసుకోడానికి తోడ్పాటు అవసరమైంది. ఇతర దేశాల నుండి స్వల్పకాలిక నిధులను (రుణాలను) వారు తీసుకున్నారు. మొదట్లో ఈ స్వల్పకాలిక రుణాలను ఇచ్చినవారు ఆ దేశ విధానాలలో జోక్యం చేసుకోలేదు. అందువలన సంక్షేమ పథకాలకు పెట్టే ఖర్చు కూడా తగ్గలేదు. ఉపాధి అవకాశాల కల్పన కూడా కొనసాగింది. కాని పెట్టుబడి క్రమంగా కేంద్రీకరణ జరుగుతూ, బడా ఆర్థిక సంస్థలు ఏర్పడి వాటి నుండి రుణాలు తీసుకోవలసిన పరిస్థితి వచ్చింది. పెన్షన్ ఫండ్స్ అటువంటివే. ఆ సంస్థలు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటే అది చాలా పెద్ద మొత్తాల్లో ఉంటుంది. దాని ప్రభావాన్ని దేశం తట్టుకోవడం కష్టం. అందుచేత ప్రభుత్వాలు ఆ బడా ఆర్థిక సంస్థలు ఆమోదించే విధానాలనే అమలు చేయవలసి వచ్చింది. ఆ విధంగా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనం బలపడుతూ వస్తోంది. ఇదేదో అనుకోకుండా జరిగిన పరిణామం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సహజ స్వభావరీత్యానే ఇది జరుగుతోంది. ఒకానొక దేశం తనకు నచ్చిన విధంగా ఆర్థిక విధానాలను అమలు చేయవచ్చుననే పరిస్థితి కీన్స్ విధానాల అమలు ప్రారంభ సంవత్సరాలలో ఉండేది. కాని కాలక్రమంలో దేశాల స్వయం నిర్ణాయక శక్తి దెబ్బ తినిపోయింది. పాఠ్యపుస్తకాల్లో బోధించినట్టు పెట్టుబడిదారీ వ్యవస్థ తనపై రాజ్యం విధించే నియంత్రణలను బుద్ధిగా ఆమోదించి తదనుగుణంగా నడుచుకోవడం అనేది జరగదు. తనపై రాజ్యం విధించే నియంత్రణలను ఏదో విధంగా అతిక్రమించి పోవాలనే దాని స్వభావం అది కేంద్రీకృతం అవుతున్నకొద్దీ మరింత బలపడుతూనే వుంటుంది. అటువంటప్పుడు పెట్టుబడిదారీ వ్యవస్థను మానవీయంగా సంస్కరించి నియంత్రించి నడిపించవచ్చును అనుకోవడం మిథ్య అవుతుంది. పైగా రాజ్యం విధించిన నియంత్రణలను ఒక్కొక్కటిగా దెబ్బ తీస్తూ పోతున్న ప్రస్తుత తరుణంలో అటువంటి దృక్పథం ఏ మాత్రమూ పనికిరాదు. ఇప్పుడు ప్రపంచంలో సోషల్ డెమొక్రసీ శక్తులు క్రమంగా నయా ఫాసిస్టు శక్తుల ముందు ఓడిపోతూ బలహీనపడడం వెనుక ఈ వాస్తవమే ఉంది. ఇప్పుడు సోషల్ డెమోక్రాట్లు ఎదుర్కొంటున్న రాజకీయ సంక్షోభం దాని సిద్ధాంతంలో తలెత్తిన సంక్షోభం నుంచే ఉత్పన్నమైంది. సోషల్ డెమొక్రసీ కీన్స్ విధానాలను నమ్ముకుంది. ఇప్పుడు ఆ విధానాలే ఆచరణలో ముందుకు సాగని స్థితి ఏర్పడింది. దాని రాజకీయ పర్యవసానంగానే సోషల్ డెమొక్రసీ బలహీనపడిపోతోంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షేమ రాజ్యం అనే భావన ఇప్పుడు వొట్టి అభూత కల్పనగా మిగిలిపోయింది.





ప్రభాత్ పట్నాయక్

# కూలిపోయే దశలో కాళంగి బ్రిడ్జి.. భారీ వాహనాలపై నిషేధానికి రంగం సిద్ధం

(సూళ్లూరుపేట, అర్బన్( ఇది నిజం ప్రతినిధి) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణానికి ప్రాణనాడిగా ఉన్న కాళంగి నదిపై నిర్మితమైన సుమారు 200 ఏళ్ల నాటి బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి ప్రస్తుతం ప్రమాదకర స్థితికి చేరుకుంది. బ్రిడ్జి బలహీనంగా మారడంతో ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా భారీ వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించే దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ విషయాన్ని సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని, ఏ క్షణంలోనైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా కఠిన నిర్ణయాలు



తీసుకుంటున్నట్లు తెలిపారు.బ్రిడ్జి పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు సీఐ తెలిపారు. బ్రిడ్జిపై ప్రైవేట్ కంపెనీల వాహనాలు, భారీ లారీలు, బస్సుల రాకపోకలను ఎలా నియంత్రించాలనే దానిపై త్వరలోనే పూర్తి వివరాలతో అధికారిక ప్రకటన విడుదల చేయనున్నట్లు చెప్పారు."చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెను ప్రమాదానికి దారితీయవచ్చు. ప్రజల భద్రతే మా ప్రాధాన్యం. అందువల్ల భారీ వాహనాలను నియంత్రించడం తప్పనిసరి. వాహనదారులు, ప్రజలు అధికారులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి" అని సీఐ సూచించారు.ప్రజా ప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సంయుక్తంగా తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని స్థానికులు స్వాగతిస్తున్నారు. భవిష్యత్తులో సంభవించే ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.త్వరలోనే కాళంగి బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలపై పూర్తిస్థాయి నిషేధం అమల్లోకి రానున్న నేపథ్యంలో వాహనదారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించుకోవాలని అధికారులు సూచించారు.

# భూ సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్న ఓజీలి మండలం తహశీల్దార్ మిట్టపల్లి అశోక్ రెడి

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి ఓజిలి మండలం ఇది నిజం ప్రతినిధి. :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం తహశీల్దార్ గ బాధ్యతలు స్వీకరించిన తేదీ 16.06.2026 దీన మిట్టపల్లి అశోక్ రెడ్డి మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొక్కపాటి వెంకట ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి వెంకటయ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువు కప్పి ఆయనను సత్కరించడం జరిగింది. అయితే ఆయన కోదిసేపు భూ సమస్యల గురించి చర్చించారు. భూ సమస్యలపై వచ్చే వినతలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తామని ఆయన వారికి తహశీల్దార్ హామీ ఇవ్వడం జరిగింది. భూములు మీద రీ సర్వే జరుగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారము జరుగుతుంది. అని పట్టాదారు పాస్ పుస్తకములకు దరఖాస్తు చేసుకుంటే ముటేషన్ చేసి రైతులకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.





# సజ్జల ను కలిసిన వైసిపి నేత వీరశేఖర్ రెడ్డి

సీతారామపురం(ఇది నిజం ప్రతినిధి) వైసిపి నేత వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి ని మంగళవారం ఆయన కార్యాలయంలో సీతారామపురం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గూడపు రెడ్డి వీరశేఖర్ రెడ్డి కలిసి బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి అభిప్రాయాలు, సూచనలతో 2029 ఎన్నికలలో వైసిపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమాబివ్యక్తం చేశారు.

# నాయుడుపేటలో యస్ పి,జీ,సీ జూనియర్ కాలేజీలో అడ్మిషన్ల జోరు

తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కాలేజీకి కీర్తి : సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి. :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలోని శ్రీ పసల గుర్రపు శెట్టి యస్ ,పి,జీ,సీప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026,2027 విద్యా సంవత్సరానికి నూతన అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ముసులూరి హనుమంతరావు తెలిపారు. గత విద్యాసంవత్సరంలో విద్యార్థులు సాధించిన మెరుగైన ఫలితాలు కాలేజీ ప్రతిష్టను మరింత పెంచాయి. సీనియర్ సిఇసి విభాగంలో సుజాత 926/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందింది.



సీనియర్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ విభాగంలో వెంకటరమణయ్య 906 మార్కులతో మెరుగైన ప్రతిభ చూపాడు.సీనియర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగంలో శశి 846 మార్కులు సాధించింది.సీనియర్ హెచ్చీసీ విభాగంలో తేజస్విని 831 మార్కులతో రాణించింది.సీనియర్ మెకానికల్ ఆటోమొబైల్ టెక్నీషియన్ విభాగంలో పార్థసారధి 818 మార్కులు సాధించాడు.సీనియర్ బైపిసి విభాగం లో సంజన 738 మార్కులతో మంచి ఫలితాలు అందుకుంది.డిజిటల్ క్లాసులు ఆధునిక బోధన విధానం,ఐ.ఎఫ్.బి ప్యానల్ ద్వారా డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఆధునిక విద్యను అందిస్తున్నారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అన్ని సబ్జెక్టులకు సమగ్ర బోధన అందించబడుతోంది.విద్యార్థులకు ప్రత్యేక పథకాలు ఓ సి ఎస్సి,బిసి,ఎస్టి మరియు మైనారిటీ విద్యార్థులకు "తల్లికి వందనం" పథకం అమలులో ఉంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా బ్యాగులు, పుస్తకాలు అందిస్తున్నారు.పూర్తి సదుపాయాలు క్రమమైన పరీక్షలు ప్రత్యేక తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి.యూనిట్, త్రైమాసిక, అర్ధ సంవత్సర మరియు ప్రీపబ్లిక్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగు ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందిస్తూ, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రభుత్వ హాస్టల్ సౌకర్యాలు, బాలికలకు ఉచిత బస్ సేవలు అందుబాటులో ఉన్నాయి.అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందిస్తున్న ఈ కళాశాలలో చేరి మీ బంగారు భవిష్యత్తును నిర్మించు కోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# తలపనేని జయంతులు నాయుడు తో నాకు ప్రాణహాని ఉంది

## వ్యవస్థలను చేతిలోకి తీసుకుని బెదిరింపు దోరణలతో అరాచకం సర్వేయర్ , తహశీల్దారుకు ఫిర్యాదు చేయాలి కానీ ఇలా బెదిరించడం చట్ట వ్యతిరేకం..

## చేజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు గట్టుపల్లి జయరామ నాయుడు





బాధితుడు గట్టుపల్లి జయరామ నాయుడు

చేజర్ల (ఇదినిజం ప్రతినిధి-కామంచి హాజరత్)చేజర్ల మండలంలోని పెరుమాళ్ళ పాడు గ్రామంలో గట్టుపల్లి జయరామ నాయుడుని నిన్ను చంపేస్తాను నా కొడకా అంటూ తలపనేని జయంతులు బెదిరించడం జరిగిందని బాధితుడు గట్టుపల్లి జయరామ

నాయుడు చేజర్ల పోలీస్ స్టేషన్లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఫిర్యాదు చేయడం జరిగినది. వివరాల్లోకి వెళితే. జయరామ నాయుడు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం జయరామ నాయుడు కి పెరుమాళ్ళ పాడు గ్రామ సర్వే నంబర్ 59-1 లో 4 ఎకరాలు 77 సెంట్లు పొలం కలదు. సదరు పొలంలో కొంత భాగం వేరుశనగ పంట వేయడం జరిగిందని మిగతా స్థలంలో చెట్లు ఉండడంతో ఆ చెట్లు కొట్టివేసి మొత్తం చదును చేసే క్రమంలో మంగళవారం ఉదయం కొంతమంది కూలీలను పిలిచి చెట్లు కొట్టి వేస్తూ ఉండగా అదే గ్రామానికి చెందిన

తలపనేని జయంతులు నాయుడు అనే వ్యక్తి నా పొలం దగ్గరకు వచ్చి చెట్లు కొడుతున్న కూలీలను బెదిరించి దౌర్జన్యం చేసి వాళ్ళని నానా తిట్లు తిట్టి నా పైకి చంపడానికి వచ్చాడు.

నా పొలంలో నేను చెట్లు తీసివేసి చదును చేస్తుంటే మీరు వచ్చి బెదిరించడం సరైనది కాదని ఎంత బ్రతిమిలాడినా నిన్ను చంపేస్తా ఇక్కడ నీకు పొలం లేదు నిన్ను అసలు బ్రతకనివ్వను అంటూ నన్ను భయాందోళనకు గురిచేసి మీద మీదకు వచ్చి చంపడానికి ప్రయత్నించాడు.

ఆయనతో పాటు తలపనేని పెంచలయ్య ,చంద్ర వెంకటరత్నం, కారుమంచి ప్రసాద్ ,షేక్ ఖాజావలి గ్రామానికి చెందిన మరి కొంతమంది వ్యక్తులు అక్రమంగా నా పొలంలోకి ప్రవేశించి నా మీద దాడి చేయడానికి ప్రయత్నించారు. కూలీలను బెదిరించి మిమ్మల్ని అందరిని చంపేస్తాము అంటూ బెదిరించసాగారు.

నీకు ఇక్కడ పొలం లేదు నా కొడకా నిన్ను చంపేస్తామంటూ బూతులతో రెచ్చిపోయి బెదిరించారు.సదరు తలపనేని జయంతులు నాయుడు వలన నాకు ప్రాణహాని ఉందని గట్టుపల్లి జయరామ నాయుడు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగినది.

# వరదయ్యపాలెం నూతనతహశీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన స్థానిక నాయకులు

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి వరదయ్యపాలెం మండలం ఇది నిజం ప్రతినిధి : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం లో ఇటీవలే నూతన బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ శివరామ సుబ్బయ్యను మంగళవారం స్థానిక వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిన్నా, దేవళ్ల మహేంద్ర, మాధవయ్య, సామర్ల హరి మర్యాద పూర్వకంగా కలిసి ఆయనుసత్కరించిడం జరిగింది. అయితే బీజేపీ మండల అధ్యక్షుడు దిలీప్ రాయల్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, వేలూరు పురుషోత్తం, సుబ్బరత్నమ్మ, ఏసు నారాయణ, మురళి తదితరులు కలిసి తహశీల్దార్ ను సన్మానించారు. మండలంలో ప్రజల నుంచి వచ్చే వినతులను తీసుకుని వాటి మీద చర్చించి వారికి న్యాయం చేస్తామని ఆయన అన్నారు మండలంలో భూములు మీద రీ సర్వే జరుగుతున్నది వాటి మీద ముటేషన్ చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకము లను సకాలంలో అందిస్తామని ఆయన హామీ ఇచ్చారుప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటామనీ ఈసందర్భంగా ఆయన తెలియజేశారు.





# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ,**
**వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆనం విజయకుమార్ రెడ్డి :**
**క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు భావన్ అనుదీప్ :**

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నెల్లూరు అర్బన్ ఇది నిజం ప్రతినిధి : ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్,మైనారిటీ సెల్ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు.మంగళవారం నెల్లూరులో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ జిల్లాస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండేళ్ల అరాచక పాలన, దురాగతాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. నెల్లూరు రూరల్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు భావన్ అనుదీప్ లు మాట్లాడుతూ ఐదేళ్ల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తమ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించి ప్రజల మన్ననలను అందుకున్నారని గుర్తు చేశారు. పార్టీ ప్రతిష్టను పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు సమైక్యంగా పనిచేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రిస్టియన్ మైనారిటీ సెల్ నాయకులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు మహాత్మా జ్యోతిబా ఫూలే

# బీసీ బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్...

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక కృషితో ప్రభుత్వం ఉత్తర్వులు



నెల్లూరు, జూన్ 16:(ఇదినిజం ప్రతినిధి ):రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆత్మకూరు నియోజకవర్గంలో బాలికల విద్యాభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎప్పటి నుంచో విశేష ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలోనే గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేసి వేలాది మంది విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించారు.మంత్రి ఆనం కృషి ఫలితంగానే ఆత్మకూరులో బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు కాగా, తాజాగా అదే విద్యాసంస్థను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మెట్ట ప్రాంతానికి చెందిన విద్యార్థినులకు ఇంటర్ విద్యను స్థానికంగానే అభ్యసించే అవకాశం లభించింది.ఈ జూనియర్ కళాశాలలో ఎం.పి.సి., బై.పి.సి. గ్రూపులను ప్రారంభించనున్న నేపథ్యంలో వైద్య, ఇంజినీరింగ్, సైన్స్ రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే గ్రామీణ బాలికలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఏర్పడింది. జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అదేవిధంగా నెల్లూరు జిల్లా గోలగమూడిలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను కూడా జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఆరు బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, అందులో రెండు విద్యాసంస్థలు నెల్లూరు జిల్లాకు దక్కడం విశేషం. జిల్లా విద్యా అభివృద్ధికి ఇది మరో మైలురాయిగా నిలుస్తుందని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# నేడు (బుధవారం) స్వర్ణాల

# చెరువు ట్యాంక్ బండ్ వద్ద సామూహిక యోగా...

### నగర ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు, జూన్ 16 :(ఇదినిజం ప్రతినిధి ):నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ట్యాంక్‌బండ్ వద్ద బుధవారం ఉదయం 6 గంటలకు సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు వద్ద బుధవారం సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి యోగా ఒక దివ్యౌషధమని కలెక్టర్ పేర్కొన్నారు. నగర ప్రజలందరూ ఈ సామూహిక యోగా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.



# నెల్లూరు బిఎస్ఎన్ఎల్ రాష్ట్రంలో నెంబర్ వన్

### -ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.

### లాభాల్లో నెల్లూరు బిఎస్ఎన్ఎల్

నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ): నెల్లూరు బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ రాష్ట్రంలో నెంబర్ స్థానంలో ఉందని పార్లమెంటు సభ్యులు , టెలికాం అడ్వైజరీ కమిటీ ఛైర్మెన్ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు తెలిపారు. నెల్లూరులోని బిఎన్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గారు మీడియాతో మాట్లాడుతూ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో అనేక టెలికాం సమస్యలను వారు చర్చించామన్నారు. గత సమావేశంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నిటిని అధికారులు పరిశీలించారన్నారు. చాలావాటికి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు సమాదానం కూడా తెలిపారన్నారు.జిల్లాలో నూతనంగా 28 సెల్ టవర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు.82 సెల్ ఫోన్ టవర్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.ప్రత్యేకంగా ఉదయగిరి నియోజకవర్గంకు 34 సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటుకు అనుమతులు వచ్చాయన్నారు.ప్రసుత్తం 60 శాతం అందుబాటు ఉన్నచోట మాత్రమే బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం 90 శాతం అందుబాటు ఉండే చోట కూడా సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలో ఉందన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ సిగ్నల్స్ మరింత విస్తృతం అవుతాయన్నారు. గత రెండేళ్ల నుంచి జిల్లాలోని బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ లాభాలను ఉందన్నారు. గత ఏడాది రూ.48 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు.ఈ ఎడాది రూ. 49 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. గతంలో నష్టాల్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ నేడు లాభాల్లో ఉందన్నారు. ఉద్యోగులు , సిబ్బంది బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ ను తమ సొంతంగా భావించి పనిచేస్తున్నారన్నారు.జిల్లా టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు అందరం సంతోషంగా ఉన్నామని, తాను చైర్మన్ గా ఉన్న సమయంలో జిల్లాలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ముందంజలో ఉండడం ఎంతో సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా అడ్వయిజరీ కమిటీ సభ్యులందరూ చురుకుగా పాల్గొనాలన్నారు.సభ్యులు ఇచ్చిన సమస్యలను మరలా సమావేశంలో పూర్తి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో అడ్వైజరీ కమిటీ సభ్యులు,బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.





# రెండేళ్ల విజయాలు స్ఫూర్తిగా. 2029 లక్ష్యంగా ముందుకు సాగాలి

### -- నెల్లూరులో మళ్లీ 10కి 10 గెలవాలి

### -- పార్టీ శ్రేణులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు

### -- ఘనంగా రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవం..





నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):రాబోయే 2029 ఎన్నికలను మనస్సులో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని, వచ్చే ఎన్నికల్లోనూ జిల్లాలోని 10కి 10 సీట్లు గెలవడమే లక్ష్యంగా కష్టపడాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కస్తూరి దేవి గార్డెన్స్‌లో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' జిల్లా స్థాయి విజయోత్సవ సభలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ రెండు సంవత్సరాలు చాలా గొప్పగా పని చేశామని చెప్పి ఊరుకోకూడదని, రాబోయే మూడు సంవత్సరాలు దీనికంటే ఎక్కువగా, అంకితభావంతో కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, ఈరోజు విజయోత్సవ సభ మన నెల్లూరులో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. జిల్లాలోని నలుమూలల నుంచి ప్రతి ఒక్కరు ఈ సభకు హాజరవుతున్నారని అన్నారు. తనకు ముందు మాట్లాడిన ప్రతి ఒక్కరు కూడా జిల్లాలో ఏఏ అభివృద్ధి పనులు జరిగాయి, ప్రజలకు ఎలాంటి సంక్షేమం అందిందో గుర్తుచేశారని పేర్కొన్నారు.ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు దాదాపు 2001 నుంచి ముఖ్యమంత్రిగా పని చేశారని, 2014లో ప్రధానమంత్రి అయిన ఆయన ప్రస్తుతం ప్రధానిగా 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టారని చెప్పారు. నాడు దేశం ఏ పరిస్థితిలో ఉందో, నేడు ప్రపంచంలోనే ఏ స్థాయికి చేరుకుందో అందరూ చూస్తున్నారని, ఆయన పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కొనియాడారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈరోజు ఈ పరిస్థితిలో ఉందంటే, మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు కారణమని ప్రశంసించారు. చంద్రబాబు విజన్, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ క్రమశిక్షణ, యువనేత శ్రీ నారా లోకేష్ బాబు నిబద్ధతతోనే కూటమి సుపరిపాలన అందిస్తోందని చెప్పారు. వీళ్ల ముగ్గురి నేతృత్వంలో మనమందరం కష్టపడి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.ఈ రోజు థీమ్ 'మీ భూమి-- మీ హక్కు' అంశంపై ఎంపీ మాట్లాడుతూ.. మన కూటమి ప్రభుత్వం రాగానే గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద, ప్రమాదకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ని రద్దు చేసిందని అన్నారు.

ఈరోజు రైతులకు స్పెషల్ క్యూఆర్ కోడ్, రాజముద్రతో అధికారికంగా పట్టా పాస్‌బుక్కులు వస్తున్నాయంటే మనమందరం నిజంగా చాలా సంతోషపడాలని అన్నారు. మీ భూమి మీదేనని, దానిపై మీకే పూర్తి హక్కు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు రాజముద్రతో 100 శాతం హక్కు కల్పించారని తెలిపారు.ఇప్పటి వరకు ఎలా కష్టపడ్డారో రాబోయే మూడేళ్లు కూడా పార్టీ శ్రేణులందరూ అంతే అంకిత భావంతో పని చేయాలని, అప్పుడే 2024 ఎన్నికల్లో లాగే, రాబోయే 2029 ఎన్నికల్లో కూడా మన జిల్లాలో 10కి 10 సీట్లు గెలవడం ఖాయమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు.

# మోదీ నాయకత్వంలో

# భారత్‌కు అంతర్జాతీయ గుర్తింపు మరింత పెరిగింది:

### బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి



నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాంగ దౌత్య చరిత్రలో మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి పేర్కొన్నారు. ఫ్రాన్స్, స్లోవాకియా పర్యటనల సందర్భంగా ప్రధాని మోదీ తన పదవీకాలంలో 100వ విదేశీ పర్యటనను పూర్తి చేయడం భారతదేశానికి గర్వకారణమని ఆమె అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 78 దేశాలను సందర్శించడం ద్వారా భారత్ ప్రపంచ వేదికపై మరింత బలమైన స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రధాని మోదీ దూరదృష్టి నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలు భారతదేశాన్ని విశ్వసనీయ భాగస్వామిగా చూస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా భారత్ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో పెరిగింది. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక రంగం, రక్షణ, పెట్టుబడులు, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో భారత్‌కు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి" అని తెలిపారు. మోదీ విదేశీ పర్యటనలు కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, దేశ ప్రయోజనాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు కీలకంగా మారాయని రాజేశ్వరి అన్నారు. ఫ్రాన్స్, స్లోవాకియా పర్యటనల ద్వారా యూరప్‌తో భారత్ వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు."వసుధైవ కుటుంబకం అనే భారతీయ భావజాలాన్ని ప్రపంచానికి చాటుతూ, దేశ గౌరవాన్ని పెంచుతున్న ప్రధాని మోదీకి ప్రతి భారతీయుడు అభినందనలు తెలియజేయాలి. 100 విదేశీ పర్యటనల మైలురాయి ఆయన దౌత్య నైపుణ్యానికి, ప్రపంచవ్యాప్తంగా భారత్‌కు లభిస్తున్న ఆదరణకు నిదర్శనం" అని కందికట్ల రాజేశ్వరి అన్నారు.

# అమర్‌నాథ్ ఫోటోపై కోడిగుడ్లు కొట్టి నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సౌమ్య

### హోం మంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం.

### గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలి.

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

నందిగామ, ఇదినిజం ప్రతినిధి.మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను సహించబోము 'సే సారీ గుడివాడ' నినాదాలతో నిరసన, జగన్‌తో పాటు అమర్‌నాథ్ బాధ్యత వహించాలని డిమాండ్..ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. నందిగామలోని తన కార్యాలయంలో కూటమి నాయకులు, మహిళా నాయకులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్‌నాథ్ ఫోటోపై కోడిగుడ్లు కొట్టి నిరసన వ్యక్తం చేసిన మహిళా నాయకులు, "సే సారీ గుడివాడ" అంటూ నినాదాలు చేశారు. మహిళల పట్ల అవమానకరమైన భాషను ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చుగానీ మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.హోం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర ప్రజల భద్రత కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తున్న సమయంలో ఆమెపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. గుడివాడ అమర్‌నాథ్ తన వ్యాఖ్యలపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, అలాగే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా ఈ ఘటనపై స్పందించి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ మహిళల గౌరవం, మర్యాదల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మహిళలను కించపరిచే రాజకీయ సంస్కృతిని ఏ పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోదని ఆమె స్పష్టం చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలపై సమాజం మొత్తం స్పందించాలని, ప్రజాస్వామ్యంలో పరస్పర గౌరవమే ప్రధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ రైతు సంఘం 23వ మహాసభలను జయప్రదం చేయండి.

### పీవీ ఆంజనేయులు.

ఇబ్రహీంపట్నం,ఇదినిజం ప్రతినిధి..ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభలు జూలై 3, 4, 5 తేదీల్లో ఏలూరు జిల్లాలో జరుగుతాయని ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్‌లో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గిట్టుబాటు ధర,సబ్సిడీ విత్తనాలు,ఎరువులకు ఫేస్ యాప్,బ్యాంకు రుణాల మంజూరు వంటి ప్రధాన అంశాలపై మహాసభల్లో చర్చిస్తామన్నారు.ఫేస్ యాప్ పేరుతో ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని,సాగుకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించడంలో విఫలమైందని విమర్శించారు.మొక్కజొన్నకు మద్దతు ధర రూ.2400 ఉండగా రూ.1750కే అమ్ముతున్నారని,క్వింటాకు రూ.650 చొప్పున వ్యత్యాసం రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.పంటలన్నిటికీ ఉచిత భీమా కల్పించాలని,నష్టపోయిన పత్తి,మామిడి,ధాన్యం రైతులకు ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.రైతు రుణమాఫీ చేయాలని,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు,అన్నదాత సుఖీభవ నిధులు బ్యాంకు ద్వారా జమ చేయాలని డిమాండ్ చేశారు.

# సేంద్రీయ వ్యవసాయమే మేలు...

**డి.సుప్రియ.**



బంగారుపాలెం మండలం, (ఇదినిజం ప్రతినిధి):. బంగారుపాలెం మండలం ముంగరమూడు గ్రామంలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన డి సుప్రియ ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులతో పండించిన ఆహార పదార్థాల వినియోగం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు సేంద్రియస్ సాగును ప్రోత్సహించాలని సూచించారు, అంతేకాకుండా ఎవరో చేస్తారు అని అనుకుంటే తర్వాత తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ముందుగానే నష్టం వాటిల్లకుండా దానికి అనుగుణంగా సేంద్రియ వ్యవసాయ సాగు పద్ధతికి మన వంతు సహాయం చేయాలని దాన్ని ప్రోత్సహించే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు.

# కడనూతల SC కాలనీ మ్ పీ పీ స్కూల్ నందు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్.



నెల్లూరు జిల్లా,కడనూతల, (ఇదినిజం ప్రతినిధి):.మంగళవారం బోగోలు మండలం పరిధిలోని కడనూతల స్ సీ కాలనీ నందు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. స్థానిక మ్ మ్ పీ స్ స్కూల్ నందు పిల్లలు, బాలింతలు, తల్లితండ్రులకి స్టాప్ ఇఋుతీతీష్ట్రశీము ప్రోగ్రాం గురించి మరియు స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. 0-5 ఏళ్ల పిల్లల్లో వాంతులు, విరేచనాలు 3 సార్లు కంటే ఎక్కువ అవ్వడం, ఆహారం లేదా తల్లి పాలు తీసుకోకపోవడం, నీరసించి ఉండడం ఇలాంటి లక్షణాలు ఉంటే అప్రమత్తం అయ్యి దగ్గరగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ నందు సంప్రదించాలని తెలియజేయడం జరిగింది. అలాగే అంటువ్యాధులు రాకుండా ఇంటిని, వంట గది మరియు పరిసర ప్రాంతాల్ని శుభ్రంగా పెట్టుకోవాలి. హ్యాండ్ వాషింగ్ టెక్నిక్ ని పాటించాలి అని తెలిపారు. స్కూల్ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య విద్య గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. బ్రిజిత , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిత్యప్రశాంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు వైద్య సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# కాకినాడ జిల్లా పోలీసు శాఖలో బదిలీలు.

**ఎస్పీగా బిందు మాధవ్,**
**ఏఆర్ డీఎస్పీగా శ్రీనాధరావు నియామకం.**



కాకినాడ, (ఇదినిజం ప్రతినిధి):.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తాజా బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా పోలీసు శాఖలో పలువురు అధికారులకు స్థానచలనం కల్పించింది. జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జి. బిందు మాధవ్, ఐపీఎస్‌ను ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) హోదాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అదేవిధంగా ఆర్మ్డ్ రిజర్వ్ హోదాలో విధులు నిర్వహిస్తున్న జి. శ్రీనాధరావు ని కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక బదిలీ ఉత్తర్వులను ప్రకటించింది.ఇక ఈ బదిలీల నేపథ్యంలో సంబంధిత అధికారులు త్వరలోనే తమ కొత్త బాధ్యతలను స్వీకరించనున్నారు. జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ వి.జె. హైమర్ రాజు, ఏఆర్ ఎం. నరసింహమూర్తి తదితరులు జి. శ్రీనాధరావు కి శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై అవగాహన.

**కేతి బచావో అభియాన్ కార్యక్రమంలో శాస్త్రవేత్తల సూచనలు.**



అరకు,పాడేరు,అల్లూరి జిల్లా, (ఇదినిజం ప్రతినిధి):.ప్రధానమంత్రి కేతి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకావల్లి శాస్త్రవేత్తలు చినలబుడు పంచాయతీ దొరవలస గ్రామంలో గిరిజన రైతులకు వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. విశాలాక్షి జీవ పురుగుమందుల వినియోగంపై, డాక్టర్ ఆదిలక్ష్మి విత్తన నాణ్యత ప్రమాణాలపై, డాక్టర్ రామలక్ష్మి జీవ ఎరువుల ప్రాముఖ్యతపై, డాక్టర్ శ్రీదేవి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై, డాక్టర్ చంద్రశేఖర్ విత్తన శుద్ధి విధానాలపై రైతులకు వివరించారు. అనంతరం విత్తన గుళికల తయారీ, జీవ శిలీంద్రాలతో విత్తన శుద్ధి, పశువుల ఎరువులో జీవ ఎరువులు కలిపి వినియోగించే పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చారు. కాఫీ సాగులో ఇటీవల ఎక్కువగా కనిపిస్తున్న కాఫీ బెర్రీ బోరర్ పురుగు నివారణకు జీవ పురుగుమందు బవేరియా బాసియానా వినియోగంపై కాఫీ తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ముందస్తు నివారణ చర్యల ద్వారా దిగుబడులను కాపాడుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. గిరిజన ఉప ప్రణాళిక అఖిల భారత సమన్వయ కార్యక్రమం జీవ నియంత్రణ పథకం కింద 50 మంది గిరిజన రైతులకు స్ప్రేయర్లు, జీవ పురుగుమందులు పంపిణీ చేసి ప్రోత్సహించారు. మాలివలస, దొరవలస, పాకనగుడి గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ కన్సల్టెంట్ జె. లక్ష్మి, ఎఫ్‌సీ అరకు వ్యాలీ కాఫీ సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

**- అభివృద్ధి-సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే.**
**- కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఘనంగా రెండేళ్ల పాలన సంబరాలు.**
**- రెండేళ్ల అభివృద్ధి ప్రస్థానానికి ప్రజల మద్దతే బలం ఎమ్మెల్యే.**
**- ప్రభుత్వ విజయాలను ప్రతిబింబించిన ప్రత్యేక స్టాళ్లు..**
**ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.**

నెల్లూరు, (ఇదినిజం ప్రతినిధి):గార్డెన్స్‌లో నిర్వహించిన విజయోత్సవ సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ



కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. విజయోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహించారుఈ సందర్భంగా కస్తూరిదేవి గార్డెన్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల ప్రత్యేక స్టాళ్లను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సందర్శించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల విజయగాథలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆమె పరిశీలించారు.జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయా శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో కావలి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలు, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకుల ఉత్సాహభరిత పాల్గొనికతో కస్తూరిదేవి గార్డెన్స్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

# శ్రీకాళహస్తి కోర్టుకు న్యాయమూర్తులు నియమించండి.

శ్రీకాళహస్తి, (ఇదినిజం ప్రతినిధి):. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న వివిధ కోర్టులకు న్యాయమూర్తులు నియమించాల్సిందిగా శ్రీకా ళహస్తి బార్ అసోసియేషన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.



మంగళవారం ఉదయం అధ్యక్షులు ఆరంభాకం ముని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం. తులసీరామ్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య ఆధ్వర్యంలో అత్యవసర స వ మా వే శా న్ని నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ సివిల్ జడ్జి, 12వ అదనపు సెషన్స్ జిల్లా జడ్జ్ కోర్టులకు న్యాయమూర్తుల నియామకం జరగకపోవడంతో కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జిని, జిల్లా ప్రధాన జడ్జిని కలిసి వినతి పత్రాలు అందజేసి తగు చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు కోర్టులకు జడ్జి లు లేకపోవడంతో కక్షిదారులతోపాటు జూనియర్ న్యాయవాదులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. న్యాయవాదుల ఐక్యతగా కలిసి సమస్యను రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఉదయనాథ్, చెంబేటి ప్రభాకర్ రెడ్డి, పొన్నేపల్లి వెంకటాచలపతి, దశరథ రామిరెడ్డి, భక్తవత్సలా నాయుడు, కన్నలి ప్రభాకర్ రెడ్డి, వీర రాఘవరెడ్డి, వెంకటస్వామి, కే.కుమార్, మల్లికార్జునయ్య, వడకలూరు మస్తానయ్య పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవుల మీద, మైనారిటీ ల మీద దాడులు గచేయిస్తున్న కూటమి ప్రభుత్వం.

**జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు మైనంపాటి ఏసురత్నం.**



నెల్లూరు జిల్లా, కావలి,(ఇదినిజం ప్రతినిధి):దేశంలో క్రైస్తవుల మీద, మైనారిటీల మీద వివక్షతను చూపిస్తూ చర్చిలను కూల్చడం, మసీదులను కూల్చడం, ఏ తప్పు చేయకపోయినా దళితుల మీద మైనార్టీల మీద అన్యాయంగా కేసులు వేయిస్తున్నారని. ఈ పని చేస్తుంది ఎవరో కాదు సాక్షాత్తు డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు చేస్తున్న నిర్వాకాలంటూ, జై భీమ్ జిల్లా అధ్యక్షులు మైనంపాటి ఏసురత్నం అన్నారు.మంగళవారం కావలి పట్టణంలో పత్రికా విలేకరుల సమావేశంలో అతను మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లొ క్రైస్తవులకు సంబంధించి 130 చర్చిలను కూల్చివేయమని. పల్లెటూర్లలో చర్చిలకు ఎవరు అనుమతిచ్చారంటూ, పదేపదే క్రైస్తవులను, మైనారిటీలను వాళ్ళ మతాల పేరు చెప్పి కించపరుస్తూ మాట్లాడుతున్నారని. అందుకే జూన్ 17వ తేదీ బుధవారం సాయంత్రం కావలి ట్రంక్ రోడ్డు భాష్యం స్కూల్ వద్ద నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, క్రైస్తవులపై అన్యాయముగా కేసులు పెట్టడం నిరసిస్తూ,దళిత క్రైస్తవ మహాసభ సమావేశ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో క్రైస్తవులకు అండగా జడ శ్రావణ్ కుమార్ నాయకత్వ వహిస్తున్నారని. జూన్ 28 ఏలూరు పట్టణంలో దళిత క్రైస్తవ శంఖారావం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి మొట్టమొదట సన్నాహ సభ కావలి పట్టణం లు నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ దేశంలో క్రైస్తవులకు అండగా ఉండేందుకు నేనున్నానంటూ, ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని ఈ సందర్భంగా పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# యాదవ సామాజిక వర్గమే లక్ష్యంగా కుట్రలు.

**వైసీపీ నేతల ధ్వజం.**



నెల్లూరు జిల్లా,బోగోలు, (ఇదినిజం ప్రతినిధి):.కావలి నియోజకవర్గంలో ఒక వ్యూహం ప్రకారం యాదవ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ, ప్రజల్లో చెడ్డపేరు తీసుకురావడానికి కొందరు కుట్రపూరితంగా శ్రమిస్తున్నారని బోగోలు జడ్పీటీసీ మద్దిబోయన కీర్తన, వైసీపీ మండల కన్వీనర్ వీర రఘు మండిపడ్డారు. మంగళవారం జడ్పీటీసీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నియోజకవర్గానికి చెందని వారు, అక్రమ వ్యాపారాలు చేసే వారికి జర్నలిజం ముసుగు వేసి యాదవ నేతలపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జోహార్ రఘు అన్న' అంటూ బ్రతికున్న తనపైనే శ్రద్ధాంజలి పోస్టులు పెట్టడంపై రఘు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై బిట్రగుంట పోలీసులకు ఫిర్యాదు చేసి 25 రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు లేవని, సదరు పోస్టులు పెట్టిన వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే పక్కనే తిరుగుతున్నాడని విమర్శించారు.యాదవ సామాజిక వర్గానికి చెందిన అగ్రనేత, ఎంపీ బీదా మస్తాన్‌రావును అవమానించేలా కథనాలు రాయించడం దుర్మార్గమన్నారు. బీదా వల్ల లబ్ధి పొందిన వారే ఇప్పుడు మౌనంగా ఉండటం సబబు కాదన్నారు. ఎవరినో మెప్పించడం కోసం ఒక కులాన్ని లక్ష్యంగా చేసుకోవడం తగదని, నమ్మిన వారిని మోసం చేయడం మీకే చెందుతుంద అన్నారు. రాజకీయ కక్షలతో తమపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని, ఇలాంటి కుట్రలను చట్టపరంగా ఎదుర్కొంటామని నేతలు హెచ్చరించారు.

# చాలా కాలంగా తప్పించుకుని తిరుగుతున్న గంజాయి ముద్దాయిని పట్టుకున్న

**వన్ టౌన్ పోలీస్ సిబ్బంది..**

విశాఖపట్నం. (ఇదినిజం ప్రతినిధి):.వన్ టౌన్ లో 2021లో గాంజా కేసులో ముద్దాయి అయినటువంటి జగన్నాథం అనే వ్యక్తి ాూ= జిల్లా ముంచింగి పుట్టుకి చెందిన వ్యక్తి.. ఈయన సుమారుగా గత సుమారు ఐదు ఆరు సంవత్సరాల నుండి తప్పించుకుని తిరుగుతున్నాడు.. అతన్ని నిన్న అరెస్టు చేయడం జరిగింది. కోర్టులో ప్రొడ్యూస్ చేసి మై స్టేట్ ముందు హాజరు పరచడం జరుగుతుంది.ముద్దాయిని పట్టుకునే విషయంలో చాక్చక్యంగా వ్యవహరించి వన్ టౌన్ పోలీస్ సిబ్బందిని పలువురు అభినందనలు తెలియజేశారు.



# సార్ రూల్ ప్రకారం.. కొత్త మరియు పాత. ఓటు హక్కును సరి చేయించుకోండి.. వైసిపి మహిళా నేత బిఎల్ఎ రుద్రపాటి స్రవంతి .



(ఇదినిజం ప్రతినిధి): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. రాకేష్ పబ్లిక్ స్కూల్ బ్యాక్ సైడ్ యు పి హెచ్ సి రోడ్డు 56 డివిజన్ 96 దీూా బి ఎల్ ఎ రుద్రపాటి స్రవంతి, తో పాటు బి ఎల్ ఓ అనుష. డోర్ టు డోర్ సార్ ఓట్లు వెరిఫికేషన్ చేయడం జరిగింది ఓటు హక్కు కలిగిన ప్రజలకు వాళ్లకి అప్లికేషన్స్ కూడా ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా బిఎల్ఎ రుద్రపాటి స్రవంతి మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు. ఈ బూత్ లో ఓటర్లు తమ తమ ఓటర్లు సార్ రూల్స్ ప్రకారం కొత్త ఓట్లు కొరకు పత్రాలు సమర్పించి. మరియు పాత ఓటర్లు నమోదు చేసుకోగలరని. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని. మీ ఓటర్లుసరిచూసుకోగలరని. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అనేది ఒక ఆయుధం లాంటిదని కాబట్టి ఎక్కడ ఉన్నా సరే ఓటు హక్కు కలిగిన వారు సార్ రూల్స్ ప్రకారం సరి చేసుకోగలరని వైసీపీ మహిళా నాయకురాలు. రుద్రపాటి స్రవంతి ఓటర్లకు అవగాహనతెలియజేశారుఈ కార్యక్రమంలో 56 డివిజన్ ప్రెసిడెంట్ సయ్యద్ రబ్బాని 56 డివిజన్ 5 బూత్ క్లస్టర్ ఇంచార్జ్ వాసా బాబు. మరియు మజ్జి శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## వివాహ మహోత్సవం సందర్భంగాసతీసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్న.. ఎంపీ కేశినేని చిన్ని దంపతులు.



(ఇదినిజం ప్రతినిధి): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ. పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని శివనాద్. వివాహ మహోత్సవ సందర్భంగా. సతీ సమేతంగా శ్రీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ. ఆలయ కార్య నిర్వహణ అధికారి. సీనా నాయక్. మరియు దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులతో కలిసి ఘనస్వాగతం పలికి దర్శన ఆశీర్వచన ఏర్పాట్లు చేయించారు

## కనకదుర్గమ్మను.దర్శించుకున్న.. ప్రజాపంపిణీశాఖ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి.

(ఇదినిజం ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై కేంద్ర వినియోగదారుల.వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీశాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి. శ్రీ కనకదుర్గఅమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యులు.సుజనాచౌదరి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్,బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బీసీ నాయకులు లాకా వెంగళరావు యాదవ్ తదితరులతో కేంద్రమంత్రి ఇంద్రకీలాద్రి చేరుకోగా బెజవాడ కనకదుర్గమ్మ దర్శించుకున్నారు..దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ , ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు.శ్రీ అమ్మవారి దర్శనం అనంతరంకేంద్రమంత్రివర్యులకు వేదఆశీర్వచనం, ప్రసాదములుఅందజేశారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తల మండలి సభ్యులు అ వ్వారు శ్రీనివాసరావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల పాలనలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం.

## కోవూరులో రూ.600 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి.

నెల్లూరు, (ఇదినిజం ప్రతినిధి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరులో నిర్వహించిన జిల్లా స్థాయి విజయోత్సవ వేడుకలు రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం--అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజలు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమిపై ఉంచిన నమ్మకాన్ని ప్రభుత్వం కార్యరూపంలో నిరూపించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీల అమలుతో ప్రతి వర్గానికీ లబ్ధి చేకూరుతోందన్నారు.అవ్వాతాతలకు పెన్షన్లు, 'తల్లికి వందనం' ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 'అన్నదాత సుఖీభవ', మత్స్యకారులకు భరోసా వంటి పథకాలు ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని చెప్పారు.అభివృద్ధి రంగంలోనూ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని పేర్కొంటూ, కోవూరు నియోజకవర్గంలోనే రూ.600 కోట్లతో రోడ్లు, సాగునీటి, మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. గతంలో ప్రారంభించి నిలిచిపోయిన పలు ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడం ద్వారా లక్షలాది ఉద్యోగాలకు మార్గం సుగమం చేశామని చెప్పారు. రైతుల భూ హక్కుల పరిరక్షణ కోసం వివాదాస్పద ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తున్నామని వివరించారు.జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో కూటమి సాధించిన



విజయానికి అనుగుణంగా అభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సహకారంతో రాబోయే మూడేళ్లలో మరింత వేగవంతమైన అభివృద్ధి సాధిస్తామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు.

# నోటి దురుసు మీ నైజం..

## మహిళలను అవమానించడమే మీ సంస్కారం. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.

కోవూరు, (ఇదినిజం ప్రతినిధి):రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు."నోటి దురుసు మీ నైజం.. మహిళలను అవమానించడమే మీ సంస్కారం" అంటూ ఆమె మండిపడ్డారు. ప్రజా జీవితంలో ఉన్న మహిళా నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీ నేతల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై మరింతగా ఉంటుందని, కానీ వైసీపీ నాయకులు పదే పదే మహిళలను లక్ష్యంగా




చేసుకుని అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వారి సంస్కారహీనతను బయటపెడుతోందని పేర్కొన్నారు. మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. హోంమంత్రిపై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే రాజకీయాలను ప్రజలు సహించరని స్పష్టం చేశారు."మహిళలను కించపరిచే రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అంటూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వైసీపీ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## మోర్ల జయంతిని పరామర్శించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి.



బుచ్చిరెడ్డిపాలెం, (ఇదినిజం ప్రతినిధి):.బుచ్చిరెడ్డిపాలెం మునిసిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్, వైసీపీ మహిళా విభాగం మునిసిపాలిటీ అధ్యక్షురాలు మోర్ల జయంతి ఇటీవల మోకాలి గాయానికి చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ షాహుల్, చెర్లో సతీష్ రెడ్డి, కోడూరు మధుసూదన్ రెడ్డి, కందుకూరు యానాది రెడ్డి, మోర్ల భరత్, కడివేటి శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ అల్లాబక్షు, కడివేటి అన్వేష్ రెడ్డి, సయ్యద్ షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎయిమ్స్‌తో సమగ్ర వ్యవసాయ సాంకేతికత

(ఇదినిజం ప్రతినిధి విజయవాడ:ఏపీ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఎయిమ్స్) యాప్‌తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని.. సమగ్ర వ్యవసాయ సాంకేతికత అండతో అన్నదాతలు సాధికారత దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నందిగామలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. యాప్ ద్వారా ఎరువుల అమ్మకం ప్రక్రియను పరిశీలించారు. ఈ యాప్‌పై రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ విధానం బాగుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఏ డోసుకు ఆ డోసు బాగానే అందుతోందని తెలిపారు.



ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికతో డేటా విశ్లేషణతో ఎరువులకు ఇండెంట్ ఇవ్వడం జరిగిందని.. సీజన్‌లో ఏ సమయంలోనూ ఎరువులకు ఇబ్బందిలేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ఎరువులు పక్కదారి అనే మాట లేకుండా అత్యంత పారదర్శక విధానాన్ని అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారం వారి మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని.. యాప్ ద్వారా రైతులు వ్యవసాయానికి సంబంధించిన అనేక సేవలను సులభంగా తమ మొబైల్ ఫోన్‌లోనే పొందవచ్చన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

## యోగా దినోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యోగా గురువు బాబా రాందేవ్ హాజరు

## ఐజీఎంసీ స్టేడియంతోపాటు డా. బిఆర్ అంబేద్కర్ కళా వేదికలోనూ ఏర్పాట్లు

ఇదినిజం ప్రతినిదిజూన్ 21న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ బాబా లు హాజరు కానున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్, నగర మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎమ్ ధ్యానచంద్ర, నగర డీసీపీ కృష్ణకాంత్ పటేల్, ఏడీసీపీ ఎన్బీఎమ్ మురళీ కృష్ణ, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, యోగా గురువు బాబా రాందేవ్ ప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డా. బీఆర్. అంబేద్కర్ కళా వేదికకు చేరుకుని అక్కడ చేస్తున్న ఏర్పాట్లు, ప్రొటోకాల్ తదితర అంశాలపై వారితో కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ... దాదాపు 5 వేల మందికిపైగా యోగా సాధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగు నీరు, వైద్య సేవలు వంటి తగిన ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పారిశుద్ధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, ఆయుష్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా డా. బీఆర్ అంబేద్కర్ కళా వేదికలోనూ యోగా నిర్వహించేలా ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అక్కడ కూడా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాఖల సమన్వయంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతం చేసేందుకు యోగాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.








## ఆ రికార్డును అందుకోబోతున్న ఏకైక డైరెక్టర్!

టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర నవ్వుల సందడిని, మాస్ హంగామాను కలిపి అందించడంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి రూటే వేరు. టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర నవ్వుల సందడిని, మాస్ హంగామాను కలిపి అందించడంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి రూటే వేరు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ వంటి అగ్ర హీరోలకు బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన అనిల్.. ఇప్పుడు తన ఫోకస్ కింగ్ నాగార్జునపై పెట్టారు. ఒకే తరం నాటి నలుగురు టాప్ హీరోలను డైరెక్ట్ చేసిన అరుదైన దర్శకుడిగా అనిల్ రావిపూడి రికార్డు సృష్టించబోతున్నారు. దీనిపై ఆయన తాజాగా ఇచ్చిన క్లారిటీ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. 'అదే నా బెస్ట్' నలుగురు దిగ్గజాలు.. ఒకే ఒక దర్శకుడు: తెలుగు సినీ పరిశ్రమను దశాబ్దాలుగా ఏలుతున్న నలుగురు పిల్లర్స్ అంటే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున అని అందరికీ తెలుసు. అయితే, ఇప్పటి తరం దర్శకులలో ఈ నలుగురితో సినిమాలు చేయడం అనేది మామూలు విషయం కాదు. తాజాగా ఓ టాక్ షోలో పాల్గొన్న అనిల్ రావిపూడి.. ఇప్పటికే తాను ముగ్గురు సీనియర్ స్టార్లతో హిట్లు కొట్టానని, త్వరలోనే నాగార్జున గారితో కూడా సినిమా చేయబోతున్నానని ప్రకటించారు. దీంతో ఈ 'రేర్ ఫీట్' సాధించబోతున్న డైరెక్టర్ గా అనిల్ వార్తల్లో నిలిచారు. ఆ ముగ్గురితో ఆల్రెడీ హిట్లు.. ఇక నాగ్ మిగిలారు: అనిల్ రావిపూడి ఇప్పటికే బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' లాంటి ఎమోషనల్ హిట్ ఇచ్చారు. మెగాస్టార్ చిరంజీవి తో మన శంకర వర ప్రసాద్ గా హిట్ ఇచ్చారు. ఇక విక్టరీ వెంకటేష్, తో గత ఏడాది సంక్రాంతికి వస్తున్నాంతో సూపర్ హిట్ అందుకున్నారు.ఇక ఇప్పుడు మరోసారి వెంకటేష్, కళ్యాణ్ రామ్ తో మల్టీ స్టారర్ మూవీ చేస్తున్నారు. ఇక ఇప్పుడు నాగార్జునతో చేయబోయే సినిమా పట్టాలెక్కితే.. టాలీవుడ్ లో ఒకే జనరేషన్ కి చెందిన నలుగురు టాప్ హీరోలను డైరెక్ట్ చేసిన వ్యక్తిగా అనిల్ రావిపూడి పేరు చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. సీనియర్ నటి రాధా సమక్షంలో అనిల్ ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించడం విశేషం. ఫ్యాన్స్ కోరిక.. మళ్ళీ ఆ 'హలో బ్రదర్' మ్యాజిక్: ఈ వార్త బయటకు రావడంతో అక్కినేని అభిమానులు పండగ చేసుకుంటున్నారు. నాగార్జునలోని కామెడీ టైమింగ్ ను, మాస్ యాటిట్యూడ్ ను అనిల్ రావిపూడి మాత్రమే పర్ఫెక్ట్ గా వాడుకోగలరని వారు భావిస్తున్నారు. ఇక 'హలో బ్రదర్', 'ఘరానా బుల్లోడు' వంటి సినిమాల్లో నాగార్జున ఎంత సందడి చేశారో.. మళ్ళీ అదే స్థాయి వినోదాన్ని అనిల్ సినిమాలో చూడాలని ఉందని ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. వయసు పెరిగినా ఏమాత్రం క్రేజ్ తగ్గని కింగ్ నాగార్జున స్టైలిష్ యాక్టింగ్, అనిల్ రావిపూడి స్పీడ్ కలిస్తే రికార్డులు తిరగరాయాల్సిందే.



## స్నేహబంధం నుండి లైఫ్ పార్ట్‌నర్స్ వరకు!

కొన్ని కాంబినేషన్లు వెండితెరపైనే కాదు నిజ జీవితంలోనూ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి. అలాంటి క్రేజీ జంటల్లో విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జోడి ప్రత్యేకంగా నిలుస్తుంది. కొన్ని కాంబినేషన్లు వెండితెరపైనే కాదు నిజ జీవితంలోనూ ప్రేక్షకుల ను అమితంగా ఆకట్టుకుంటాయి. అలాంటి క్రేజీ జంటల్లో విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జోడి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం, స్నేహం గురించి గత కొన్నేళ్లుగా చిత్ర పరిశ్రమలోనూ.. సోషల్ మీడియాలోనూ అనేక రకాల ఊహాగానాలు, వార్తలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికీ తెరదించుతూ వైవాహిక బంధంతో ఒకటి కావడం అభిమానులకు మధురమైన అనుభూతిని మిగిల్చింది. తాజాగా రష్మిక మందన్న వ్యక్తిగత జీవితం - వివాహం గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు నెటిజన్లను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండను వివాహం చేసుకోవడం తన జీవితంలోనే అత్యంత సంతోషకరమైన విషయమన్నారు. ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న వ్యక్తులు జీవితాంతం కలిసి ప్రయాణించడం నిజంగా అద్భుతమైన విషయమని ఆమె అభిప్రాయపడింది. ఎవరినైనా భాగస్వామిగా ఎంచుకునే ముందు వారి మధ్య పరస్పర అవగాహన, బలమైన స్నేహం ఉండటం ఎంత ముఖ్యమో ఆమె మాటలు స్పష్టం చేస్తున్నాయి.

-గీత గోవిందం-, -డియర్ కామ్రేడ్- వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలలో ఇద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో మంత్రముగ్ధులను చేసింది. అప్పట్లోనే ఇద్దరి నటన, స్క్రీన్ ప్రెజెన్స్ చూసి నిజ జీవితంలోనూ జంటగా మారితే బాగుంటుందని అభిమానులు ఆశించారు. షూటింగ్ సమయంలో ప్రారంభమైన పరిచయం.. ఆ తర్వాత కాలంలో అత్యంత బలమైన స్నేహంగా రూపాంతరం చెందింది. కెరీర్ పరంగా ఇద్దరూ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఒకరికొకరు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై మీడియా - అభిమానుల దృష్టి ఎల్లప్పుడూ ఎక్కువగా ఉంటుంది. విజయ్, రష్మికల విషయంలో కూడా డేటింగ్ రూమర్స్ పై సామాజిక మాధ్యమాలలో విపరీతమైన చర్చలు నడిచాయి. అయినా ఈ జంట ఏనాడు తమ వ్యక్తిగత విషయాలపై అనవసరమైన హడావుడి చేయకుండా ఎంతో హుందాగా వ్యవహరించారు. కెరీర్‌పై పూర్తి శ్రద్ధ పెడుతూనే.. సరైన సమయంలో తమ బంధాన్ని వివాహంతో అధికారికంగా మార్చి అందరినీ ఆశ్చర్యప బరిచారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో వారు చూపిన పరిణతి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రస్తుతం సౌత్ చిత్ర పరిశ్రమలోనే కాకుండా పాన్-ఇండియా స్థాయిలో తమదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్నారు. ఒకే రంగంలో ఉంటూ ఒకరి ఎదుగుదలను మరొకరు ప్రోత్సహిం చుకోవడం వీరి బంధంలో ఉన్న గొప్ప ప్రత్యేకత. వృత్తిపరమైన సవాళ్లను, ఒత్తిడిని సులభంగా పంచుకోవడానికి తన బెస్ట్ ఫ్రెండ్ భర్తగా దొరకడం వల్ల జీవితంలో సరికొత్త ఉత్సాహం వచ్చిందని రష్మిక పంచుకున్న భావాలు సెలబ్రిటీల వైవాహిక జీవితంలోని ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి.రీల్ లైఫ్ హిట్ పెయిర్ రియల్ లైఫ్ కపుల్‌గా మారడం అనేది టాలీవుడ్‌లోనే అత్యంత క్రేజీ పరిణామాలలో ఒకటిగా నిలిచిపోతుంది. స్నేహమే పునాదిగా ఏర్పడిన ఈ వైవాహిక బంధం సుదీర్ఘ కాలం పాటు ఎంతో సంతోషంగా సాగాలని పరిశ్రమ వర్గాలతో పాటు మిలియన్ల మంది అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## ఆ మూవీతో సమంత స్పెషల్ బాండ్.. 'అదే నా బెస్ట్'

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో మన ముందుకు రాబోతున్నారు.టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో మన ముందుకు రాబోతున్నారు. నందిని రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ జూన్ 19న విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా గడుపుతున్న సమంత.. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్, సినిమాలపై కొన్ని ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తన మొదటి సినిమా 'ఏ మాయ చేసావే' పై ఆమె చూపించిన ప్రేమ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు చూద్దాం..ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లో సమంత ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్: ఇక ప్రమోషన్స్ లో భాగంగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో సమంతకు కొన్ని క్రేజీ ప్రశ్నలు ఎదురయ్యాయి. ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లో ఆమె నటించిన హిట్ సినిమాలలో ఒకదాన్ని ఎంచుకోమని అడిగారు. ముందుగా 'ఏ మాయ చేసావే' లేదా 'ఈగ' అని అడగగా.. సమంత ఏమాత్రం ఆలోచించకుండా 'ఏ మాయ చేసావే' వైపే మొగ్గు చూపారు. ఆ సినిమానే తనకు కెరీర్ ఇచ్చిందని, అది లేకపోతే 'ఈగ' లాంటి పెద్ద ప్రాజెక్టులు వచ్చేవి కావని క్లారిటీ ఇచ్చారు. 'రంగస్థలం', 'ఓ బేబీ'లకే ఓటు వేసిన సామ్: ప్రశ్నలు కొనసాగుతూ.. 'ఓ బేబీ' లేదా 'అ ఆ' అని అడగగా ఆమె 'ఓ బేబీ'ని ఎంచుకున్నారు. అలాగే లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్ 'యశోద' లేదా 'రంగస్థలం' లలో దేన్ని ఇష్టపడతారని అడిగితే.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన నటించిన 'రంగస్థలం' చిత్రానికే సమంత ఓటు వేశారు. ఇక వెబ్ సిరీస్ ల విషయానికి వస్తే 'సిటాడెల్' కంటే 'ది ఫ్యామిలీ మ్యాన్' వైపే మొగ్గు చూపారు. 'ఫ్యామిలీ మ్యాన్' ని కాదని మళ్ళీ 'ఏ మాయ చేసావే':ూాశ్రీంశీ =ముం - అఖిల్ 'లెనిన్'.. డిస్ట్రిబ్యూటర్ల నమ్మకం ఎలా ఉందంటే? అయితే అసలైన ట్విస్ట్ చివర్లో ఎదురైంది. సమంతకు భారీ గుర్తింపు తెచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ లేదా ఆమె మొదటి చిత్రం 'ఏ మాయ చేసావే' లో ఏది బెస్ట్ అని హోస్ట్ అడిగారు. దానికి కూడా సమంత 'ఏ మాయ చేసావే' సినిమానే



ఎంచుకున్నారు. "ఆ సినిమా లేకపోతే ఈ రోజు నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు, అది నా జీవితాన్ని మార్చేసింది" అంటూ తన డెబ్యూ మూవీపై ఉన్న స్పెషల్ బాండ్ ను బయటపెట్టారు. నెట్టింట తెగ వైరల్ అవుతున్న వీడియో: సమంత చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. దీనికి ఒక ముఖ్యమైన కారణం కూడా ఉంది. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌కు సమంత భర్త రాజ్ నిడిమోరు దర్శకుడు కాగా.. 'ఏ మాయ చేసావే' సినిమాలో ఆమె మాజీ భర్త నాగచైతన్య హీరోగా నటించారు. అయినప్పటికీ, సమంత వ్యక్తిగత విషయాలను పక్కన పెట్టి.. తన సినీ ప్రయాణానికి పునాది వేసిన మొదటి చిత్రానికే పెద్ద పీట వేయడం నెటిజన్ల మనసులను గెలుచుకుంటోంది... చివరగా చెప్పాలంటే, ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం అంటే ఇదేనేమో. సమంత నేడు పాన్-ఇండియా స్టార్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకున్నా.. తనను ఇండస్ట్రీకి పరిచయం చేసిన మొదటి సినిమాను, ఆ పాత్రను గుండెల్లో దాచుకుందని ఈ ఇంటర్వ్యూతో ప్రూవ్ అయింది. మరి జూన్ 19న రాబోతున్న 'మా ఇంటి బంగారం' సినిమాతో సమంత ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందో చూడాలి!


## మరోసారి మహేష్ సందీప్ మూవీ పై రూమర్.. చక్కర్లు కొడుతున్న కాంబినేషన్ న్యూస్..!



సూపర్‌స్టార్ మహేష్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఏషియన్ సినిమాస్' బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ప్రస్తుతం ఉన్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందంటూ అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన ఏమీ కాదు. గతంలోనే ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేష్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటినుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తూనే ఉన్నారు.అయితే, ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఏషియన్ సినిమాస్ ఇద్దరికీ అడ్వాన్స్‌లు ఇచ్చిన మాట వాస్తవమే అయినప్పటికీ, మహేష్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అయ్యే న్యూస్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

## సెకండ్ ఇన్నింగ్స్ లో కాజల్ స్పీడ్ మాములుగా లేదుగా..!

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో రూట్ మార్చింది. గ్లామర్ పాత్రలకు గుడ్ బై చెప్పేసి, పవర్‌ఫుల్ అండ్ ఛాలెంజింగ్ రోల్స్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే 'స్వామి రారా' ఫేమ్ సుధీర్ వర్మ దర్శకత్వంలో ఆమె నటించిన 'విశాఖ' వెబ్ సిరీస్‌తో ఇప్పుడు ఓటీటీ వరల్డ్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది.ఈ సిరీస్‌లో కాజల్ ఒకేసారి రెండు భిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించనుండటం విశేషం. ఒకవైపు అమాయకమైన గృహిణిగా నటిస్తూనే, మరోవైపు గన్ పట్టిన 'లేడీ డాన్'గా యాక్షన్ మోడ్‌లో అదరగొట్టనుంది. సుస్మితా సేన్ సూపర్ హిట్ సిరీస్ 'ఆర్య' తరహాలోనే ఈ 'విశాఖ' కూడా మైండ్ బ్లోయింగ్ యాక్షన్ డ్రామాగా సాగుతుందని ఇండస్ట్రీ టాక్.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్.. జూలై లేదా ఆగస్టులో 'జియో హాట్‌స్టార్' ద్వారా స్ట్రీమింగ్ కానుంది. ఒక పక్క ఈ వెబ్ సిరీస్ చేస్తూనే, మరోపక్క బాలకృష్ణ -- గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ మూవీలోనూ కాజల్ మెయిన్ లీడ్‌గా నటిస్తోంది. అటు సినిమాలు, ఇటు ఓటీటీ ప్రాజెక్టులతో ఈ యాక్షన్ క్వీన్ టాలీవుడ్‌లో మళ్లీ బిజీగా మారిపోయింది.



## పాత్ర భయంతో పడక గది షేర్ చేసుకోని భార్య!



నటన అంటే కెమెరా ముందు రంగులు వేసుకోవడం మాత్రమే కాదు. కొన్నిసార్లు అది నటుడి ఆత్మను.. వారి వ్యక్తిత్వాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.నటన అంటే కెమెరా ముందు రంగులు వేసుకోవడం మాత్రమే కాదు. కొన్నిసార్లు అది నటుడి ఆత్మను.. వారి వ్యక్తిత్వాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా సైకోపాత్ .. విలన్ పాత్రలు పోషించేటప్పుడు నటులు ఆ పాత్రల్లో ఎంతగా లీనమైపోతారంటే? ఆ నలుపుదనం వారిని షూటింగ్ ముగిసిన తర్వాత కూడా వెంటాడుతుంది. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఓబెరాయ్ ఇటీవల పంచుకున్న విషయాలు వృత్తిపరమైన సవాళ్లను ఎలా ప్రతిబిం బిస్తున్నాయన్నది పంచుకున్నారు. నటుడిగా విలక్షణ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న వివేక్ వెండితెరపై.. ఓటీటీలో భయంకరమైన పాత్రలను పోషించినప్పుడు ఎదురయ్యే మానసిక ఒత్తిడి గురించి మాట్లాడారుఅక్షయ్ ఓబెరాయ్ కెరీర్‌లో అత్యంత ప్రభావవంతమైన - సవాలుతో కూడిన పాత్రల్లో -ఫ్లెష్- వెబ్ సిరీస్‌లోని హ్యూమన్ ట్రాఫికింగ్ కింగ్‌పిన్ తాజ్ పాత్ర ఒకటి. మానవ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే ఈ సిరీస్‌లో ఆయన అత్యంత క్రూరమైన, రాక్షసత్వంతో కూడిన నైజం ఉన్న వ్యక్తిగా కనిపించారు. ఈ పాత్ర కోసం అక్షయ్ శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టపడ్డారు. ఆ పాత్రలో ఉన్న క్రూరత్వాన్ని తెరపై పండించడానికి ఆయన చేసిన ప్రయత్నం ఎంతగా సఫలమైందంటే? చూసే ప్రేక్షకులతో పాటు కుటుంబ సభ్యుల్లో కూడా ఒక రకమైన భయాన్ని కలిగించింది. ఈ పాత్ర తీవ్రత ఎంతవరకు వెళ్ళిందంటే? ఫ్లెష్ సిరీస్ చూసిన తర్వాత అక్షయ్ భార్య ఆయనతో పడకగదిని పంచుకోవడానికి కూడా నిరాకరించిందని స్వయంగా వెల్లడించారు. తెరపై ఆయన ప్రదర్శించిన క్రూరత్వం ఆమెను ఎంతగానో కలచివేసిందని.. తన భర్తలోనే ఇంతటి భయంకరమైన నటుడు ఉన్నాడా? అనే భయం ఆమెలో కలిగిందని పేర్కొన్నారు. ఒక నటుడికి లభించే అతిపెద్ద ప్రశంస ఇదే అయినా? వ్యక్తిగత జీవితంలో ఇలాంటి ప్రతిచర్యలు ఎదురైనప్పుడు అది వింతైన ఇబ్బందికరమైన పరిస్థితిని సృష్టిస్తుంది. మెథడ్ యాక్టింగ్ పాత్రల్లో పూర్తిగా మునిగిపోవడం వల్ల నటులు ఆయా క్యారెక్టర్ల మానసిక స్థితిని తమ నిజ జీవితంలోకి కూడా తీసుకువచ్చే ప్రమాదం ఉంది. షూటింగ్ సమయంలో రోజంతా నెగెటివ్ ఆలోచనలు, క్రూరమైన ప్రవర్తనను ప్రదర్శించడం వల్ల, ప్యాకప్ చెప్పిన తర్వాత కూడా సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అక్షయ్ ఓబెరాయ్ విషయంలో కూడా ఇదే జరిగింది. భార్య ఇచ్చిన ఆ స్పందన తనకు నటుడిగా సంతోషాన్ని ఇచ్చినప్పటికీ ఆ పాత్ర నుండి బయటపడి మళ్లీ సాధారణ భర్తగా, తండ్రిగా మారడం ఎంత కష్టంతో కూడుకున్నదో వివరించారు. ఇలాంటి సవాలుతో కూడిన పాత్రలను సమర్థవంతంగా పోషించడం వల్లే అక్షయ్ ఓబెరాయ్‌కు పరిశ్రమలో ప్రత్యేకమైన స్థానం లభించింది.



Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idhinijamNellore @gmail.com